# పనిచేసే వారికి పట్టం కట్టాలి

- అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి
- బీఆర్ఎస్‌కు అండగా నిలబడాలి
- నమ్మకద్రోహం చేసిన వారికి గుణపాఠం తప్పదు
- బీడు భూములను మాగాణుల్లా మార్చాం
- కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీని ఇవ్వాలి
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- ఖిల్లాఘణపురం మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం



ఖిల్లా ఘణపురం మండలంలో ప్రచారంలో భాగంగా రైతు కూలీలతో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

ఖిల్లాఘణపురం, నవంబర్ 16: ఐదేండ్లు పార్టీకి విధేయుడిగా ఉండి ఎమ్మెల్యే సీటు కోసం పార్టీకి నమ్మకద్రోహం చేసి ఇతర పార్టీలకు వెళ్లిన వారికి ప్రజలు గుణపాఠం చెప్తారని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మండలంలోని సల్కలాపూర్, మామిడిమాడ, పర్వతాపూర్, అప్పారెడ్డిపల్లి, మల్కిమియాన్‌పల్లి, ఈర్లతండా, అల్లమాయిపల్లి, రోడ్డుమీది తండా, తిరుమలాయపల్లి, మొగిళ్లకుంటతండా, కమాలుద్దీన్‌పూర్, అంతాయపల్లి, ఆగారం, మహ్మదుస్సేన్‌పల్లి, గట్టుకాడిపల్లి, వెంకటాంపల్లి తదితర గ్రా మాల్లో గురువారం మంత్రి ఆయన కూతురు డాక్టర్ ప్రత్యూషతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామాల్లోని నాయకులు, యువకులు, మహిళలు పటాకులు కాలుస్తు , పూలు చల్లుతూ అభివృద్ధి చేసిన నాయకుడికి అండగా ఉంటామని నినాదాలు చేస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రైతులను పట్టించుకునే పాపాన పోలేదని, రైతులు సాగునీరు లేక తమ పొలాల్లో కంపచెట్లు, ముళ్లపొదలు పెరగడంతో బతుకు దెరువు కోసం పిల్ల పాపలతో వలస వెళ్లి జీవనం సాగేంచేవారని, కానీ కొట్లాడి సాధించుకున్న తెలం గాణలో సీఎం కేసీఆర్ పెండింగ్ ప్రాజెక్టులు, నూతన ప్రాజెక్టలను పూర్తిచేసి సాగునీటిని నిల్వ చేసి బడుభూములను తడిపి సేద్యపు భూములుగా మార్చారన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో వనపర్తి నియోజకవర్గానికి కృష్ణా నీటిని తీసుకొచ్చి ప్రతి ఎకరాను తడపడంతో నేడు పచ్చని మాగాణిగా మారాయాయన్నారు. సాగునీరు పుష్కలంగా రావడంతో వలసలు వెళ్లిన గ్రామాల ప్రజలు తిరిగి సొంత గ్రామాలకు వచ్చి పంటలు పండించుకొని సంతోషంగా జీవనం సాగిస్తున్నారన్నారు. అంతేకాకుండా సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని రైతులను రాజును చేసేందుకు పెట్టుబడి కోసం రైతుబంధు, రైతు మరణిస్తే కుటుంబానికి రైతుబీమా, ఉచిత విద్యుత్ తదితర పథకాలను అమలు చేస్తున్నారన్నారు. నేడు రైతులతో పాటు రైతు కూలీలకు కూడా పని దొరుకుతుందన్నారు. గతం లో ప్రభుత్వ కార్యాలయాలు చుట్టు తిరిగి ఉన్న డబ్బులను పైరవీకారులకు అందజేసి పనులు చేసుకునే వారని కానీ అలాంటి పైరవీలకు తావులేకుండా ఏ కార్యాలయం చుట్టు తిరుగకుండా అన్ని పనులు ప్రభుత్వమే పుట్టిన నాటి నుంచి పెండ్లి, ప్రసవాలు, వృద్ధులయ్యే వరకు వారికి ప్రభు త్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని, అనేక సంక్షేమ పథకాల ద్వారా ఆదుకుంటుందని గుర్తుచేశారు. ఆయా గ్రామాల్లో పింఛన్లు రాలేదని అసత్య ప్రచారాలు చేస్తున్నారని, లబ్ధిదారుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదయ్యాయని ఎన్నికలు పూర్తయ్యాక వారందరికీ పింఛన్లు వస్తాయన్నారు. డబుల్ బెడ్రూం రాలేదని చింత చెందాల్సిన అవ సరం లేదని, వారందరికీ గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతి ఒక్కరికీ ఇల్లు కట్టుకోవడానికి అవకాశం దొరుకుతుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందితే వారంతా కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాబోయే రోజుల్లో రూ.400 గ్యాస్ సిలిండర్, రూ.5వేల పింఛన్, రైతుబంధు రూ.16వేలు తదితర వాటిని అమలు చేస్తామన్నారు. ప దేండ్ల తెలంగాణ ప్రభుత్వంలో 62వేల ఉద్యోగాలు ఇచ్చారని, ఇంకా 90 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు కూడా జారీ చేశారని, ఎన్నికల వేళ నోటిఫికేషన్ ముందుకు వెళ్లలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్‌ని గెలిపిస్తే గతంలో ప్రజలు, రాష్ట్రా న్ని గాలికి వదిలేసినట్లేనని వారికి ఓటు వేసి మోసపోవద్దన్నారు. రాష్ట్రంలో ఏ నాయకుడు చేయని అభివృద్ధిని వనపర్తి నియోజకవర్గానికి సీఎం సహాయనిధి నుంచి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేశానన్నారు. భవిష్యత్‌లో ఆహారశుద్ధి పరిశ్రమలతోపాటు ఉపాధి అవకాశాలు యువతకు కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రజలు అడిగిన, అడగగపోయిన తన దృష్టికి వచ్చిన ప్రతి పనిని చేసి చూపించానని అన్నారు. గతంలో తనకు ఓట్లు వేయని నాయకులకు కూడా ఎంతో పనిచేసి వారి ఆర్థిక అభివృద్ధికి సహాయపడ్డానన్నారు. రాష్ట్రం ఏర్పాటుతో రైతులు, రైతుకూలీలు రెక్కల కష్టంతో ఎవరి కాళ్లమీద వారు బతుకుతున్నారని, ఇది కేవలం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో సాధ్యమైందన్నారు. దేశంలోనే నెంబర్ రాష్ట్రంగా తెలంగాణను కేసీఆర్ నిలబెట్టారని, దేశంలో ఎక్కడ లేనివిధంగా 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వడం కేసీఆర్‌కే సాధ్యమైందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తాను ముందుండి నడిపించానని తనకు తిరిగి అవకాశమిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణానాయక్, జెడ్పీటీసీ సామ్యనాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య, రాష్ట్ర డైరెక్టర్లు లక్ష్మారెడ్డి, రంగారెడ్డి, పురుషోత్తం, కార్మిక సంఘం అధ్యక్షులు విక్రమ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తి కలిగిన నాయకులు కలిసి రావాలి

- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- బీఎస్పీలో కూడా సామాజిక న్యాయం లేదు..
- బీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి నాగమోని చెన్నరాములు



బీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నరాములు, ఇతర నాయకులతో మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, నవంబర్ 16 : ఉద్యమ స్ఫూర్తి కలిగిన నాయకులు బీఆర్ఎస్‌లోకి వచ్చి తోడ్పాటునందిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధికి చెందుతుందని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి నాగమోని చెన్నరాములు మంత్రి సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఆయనకు గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం చెన్నరాములు మాట్లాడుతూ తెలంగాణలోని బడుగు, బలహీన వర్గాల సామాజిక అభ్యున్నతి కోసం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఏర్పాటు చేసిన పార్టీలో తనవంతుగా సేవలందించాలని తన నాలుగున్నరేండ్ల ఉపాధ్యాయ సర్వీస్‌ను విడిచి పార్టీలో చేరారని తెలిపారు. నియోజకవర్గంలో పల్లె , పల్లెన పార్టీ పటిష్ట పర్చడానికి ఎంతో కృషి చేశానని, కానీ అక్కడ కూడా ఎన్నికలొచ్చే సరికి అన్ని పార్టీల వల్లే తనను కూడా బీఫాం కోసం రూ. లక్షలు డిమాండ్ చేయడం నీచమైందన్నారు. సామాజిక వర్గం అభివృద్ధి పేరిట బీఎస్పీ పార్టీ వసులకు పాల్పొడుతుందన్నారు. వీటన్నింటిని చూసి పార్టీకి రాజీనామా చేసి మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ చేరినట్లు తెలిపారు. మరోసారి ఈ ఎన్నికల్లో మంత్రి గెలుపు కోసం తనవంతుగా కృషి చేసి భారీ మెజార్టీ సాధించేలా పనిచేస్తామన్నారు. ఈ ఐదేండ్లలో నియోజకవర్గంలో అనుకున్నదానికంటే ఎక్కువగానే అభివృద్ధి చెందిందన్నారు. అనంతరం నందిమల్ల కిరణ్ ఆధ్వర్యంలో 50 మంది, చందాపూర్ సహదేవ్ యాదవ్, సర్పంచ్ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం, ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, అధికారి ప్రతినిధి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ అశోక్, బీఆర్ఎస్ నాయకులు రమేశ్, విజయ్, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ సీఎం కేసీఆరే..

- అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలి
- కాంగ్రెస్ మాటలు నమ్మితే ఆగమైతరు
- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



ఆత్మకూరులో పార్టీలో చేరిన 30 కుటుంబాలతో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఆత్మకూరు, నవంబర్ 16 : కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ముచ్చటగా మూడోసారి కేసీఆరే సీఎం అవుతారని, నవంబర్ 30 ఫలితాలతో ప్రతిపక్షాల దిమ్మ తిరగడం ఖాయమని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా బాలకిష్టాపూర్ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గోపన్‌పేట, కర్వెన, భావ్‌సింగ్‌తండా, బాలకిష్టాపూర్, మూలమల్ల, పిన్నెంచెర్ల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మితే నట్టేట్లో మునుగుతామన్నారు. కేవలం ఓట్ల సమయంలోనే కాంగ్రెస్, బీజేపీ నాయకులు కనిపిస్తారని, అయిపోయాక మళ్లీ ఐదేండ్ల వరకు అడ్రస్ లేకుండా పోతారన్నారు. ప్రజల మధ్య ఉండి మీ కోసం మంచి చేసే బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని కోరారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో ఆత్మకూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసుకుందామన్నారు. ఎన్నికలు పూర్తైన నెలరోజుల్లోనే ప్రభుత్వం నుంచి జీవోను తెప్పించి ఆత్మకూరు మండల ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేరుస్తానని చెప్పారు. అనంతరం ఎర్రగొల్లోల్లు దాదాపు 30కుంటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. అదేవిధంగా బాలకిష్టాపూర్, కర్వెన, భావ్‌సింగ్‌తండా, మూలమల్ల, పిన్నెంచెర్ల గ్రామాల్లోనూ పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, లక్ష్మీకాంత్‌రెడ్డి, జెడ్పీటీసీ శివరంజని, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, పీఏసీసీఎస్ అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

- ఎన్నికల పరిశీలకులు సోమేశ్ మిశ్రా

వనపర్తి,నవంబర్ 16 : ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు వనపర్తి ఎన్నికల సాధారణ పరిశీలకులు సోమేశ్ మిశ్రా తెలిపారు. గురువారం కేంద్రం ఎన్నికల కమిషన్ నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేశ్ వ్యాస్ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో నియమితులైన అబ్జర్వర్‌లతో వీసీ నిర్వహించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేశ్ వ్యాస్ మాట్లాడుతూ గత అనుభవాల దృష్ట్యా తెలంగాణలో ఎన్నికలు సున్నితంగా ఉంటాయని, అందువల్ల కేంద్రం నుంచి పంపిన ఎన్నికల పరిశీలకులు అందరూ ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డబ్బులు, మద్యం, వస్తువుల రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీ విజిల్ యాప్ మీద ఎక్కువ ప్రచారం జరిగే విధంగా చూడాలని సూచించారు. ప్రతి ఓటరుకు ఓటరు ఇన్‌ఫర్మేషన్ స్లిప్ అందేవిధంగా చూడాలన్నారు. అలాగే హోమ్ ఓటింగ్ విషయంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ వీసీలో పాల్గొన ఎన్నికల పరిశీలకులు సోమేశ్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేవని, ఎన్నికల నిబంధనల మేరకు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తామన్నారు. అనంతరం పోలీస్ అబ్జర్వర్ రాజీవ్ మల్హోత్రా మాట్లాడుతూ ని యోజకవర్గంలో ఎలాంటి సమస్యలు లేవని, నిబంధనల ప్రకారం ఎన్నికలు సజావుగా నిర్వహిస్తామన్నారు. ఎన్నికల వ్యయ పరిశీ లకులు రాజేంద్రసింగ్ మాట్లాడుతూ నిఘా బృందాలు పకడ్బందీగా పనిచేస్తున్నాయని ఎలాంటి సమస్యలు లేకుండా పారదర్శకంగా ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.

## అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

వనపర్తి,నవంబర్ 16: నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో నిలిచిన 13 మంది అభ్యర్థులకు ఎన్నికల గుర్తులను కేటాయించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు గురువారం ప్రకటనలో తెలిపారు. వరుస క్రమంలో బీజేపీకి కమలం గుర్తును అనుజ్ఞారెడ్డికి, బీఆర్ఎస్ నుంచి కారుగుర్తును సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి, కాంగ్రెస్ నుంచి హస్తం గుర్తును మేఘారెడ్డికి, బహుజన సమాజ్ పార్టీ నుంచి ఏనుగు గుర్తును మండ్ల మైబూస్‌కు, ప్రజా ఏక్తా పార్టీ నుంచి ప్రెషర్ కుక్కర్ గుర్తును కమ్మరి సూర్యప్ర కాశ్‌కు, అలయన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ చపాతీ రోలర్ గుర్తును అర్జున్ యాదవ్ కుందేళ్ల, ధర్మ సమాజ్ పార్టీ టార్చ్‌లైట్ గుర్తును బంకల ఎల్లయ్య, స్వతంత్ర అభ్యర్థుల జాబితాలో గంగవరం రామకృష్ణారెడ్డికి రోడ్ రోలర్, గొంది వెంకటరమణకు బీరువా, దయానంద్‌కు ఏడు కిరణాలతో కూడిన పెన్ను పాళీ, నీలం రుక్మంగాధర్‌కు ల్యాప్ టాప్, మునిపల్లి రజినీకాంత్ గాజు గ్లాసు, కాట్రావత్ రాములుకు కంప్యూటర్ గుర్తులను కేటాయించినట్లు తెలిపారు.